గ్రాన్యూల్స్ ఇండియాకు అవార్డు

ప్రజాశక్తి-హైదరాబాద్

తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ 2022లో గ్రాన్యూల్స్ ఇండియాకు రెండవ స్థానం దక్కినట్లు ఆ సంస్థ తెలిపింది. హైదరాబాద్‌లో రాష్ట్ర రెన్యూయబుల్ ఎనర్జీ డెవలప్మేంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 2022 అవార్డుల ప్రధానోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన గ్రాన్యూల్స్ ఇండియా కంపెనీ ఇంజనీరింగ్ అండ్ సీనియర్ మేనేజర్ ఎలక్ట్రికల జిఎం బంగారు బాబు, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వర రావులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సంస్థ గత ఆర్థిక సంవత్సరం 2021-22లో 20 లక్షల యూనిట్ల విద్యుత్‌ను, 8300 ఎంటిల కర్బన ఉద్గారాలను నివారించడంలో సఫలమైంది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు
FDIA No. 77/2015
O.S.No. 17/2006
బిట్వీన్ :
పిల్లి కోటేశ్వరరావు - పిటీషనర్ / వాది
మరియు
పిల్లి మధుసూధనరావు (డైడ్)
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
రెస్పాండెంట్స్ 3 టు 5 :
- శ్రీమతి పిల్లి నిర్మల, భర్త : లేటు. రామచంద్రరావు, డోరు నెం. 16-221, కాండోజి బజార్, మహాత్మా గాంధి రోడ్, సికింద్రాబాద్-3, తెలంగాణా
-శ్రీ పిల్లి ఆనందకుమార్, s/o. లేటు.రామచంద్రరావు డోరు నెం.1-6-221, కాండోజి బజార్, మహాత్మా గాంధీ రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణా రాష్ట్రం
-శ్రీ పిల్లి సుదర్శనరావు, s/o. లేటు.రామచంద్రరావు, డోరు నెం. 1-6-221, కాండోజి బజార్, మహాత్మా గాంధీ రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణా రాష్ట్రం.
పై రెస్పాండెంట్స్ 3 టు 5, పై గ్రంథంలో శ్రీకోర్టు వారి నోటీసు తీసుకొనుటలో జాప్యం చేస్తున్నందున కోర్టు వారి ఆదేశానుసారం ఈ ప్రకటన జారీ చేయడమైనది.
పై పేర్కొన్న రెస్పాండెంట్స్ 3 టు 5 అనువారు పై కోర్టు వారి ఎదుట ది.2-1-2023వ తేదీ ఉదయం గం.10-30ని॥లకు వ్యక్తిగతంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరై తగు రీతిలో సంజాయిషీని యిచ్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షంలో శ్రీ.కోర్టు వారు విచారణ చేసి తగు రీతిలో ఆర్డర్స్ వేయుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.
ఇట్లు
ఎన్.వి.సత్యనారాయణ, అడ్వకేట్, ఏలూరు
ఏలూరు, తేది : 12-12-2022

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.P.No. 632 OF 2022
BETWEEN
Narakatala Balaiah. ....Petitioner.
AND
Anil Electrical and Sanitary Goods Stores & Others. ...Respondents
To
Anil Electrical and Sanitary Goods Stores, rep.by. Srinivas Akula, owner of Mahindra Bolero Pick-up vehicle No. TS 36T 6406, R/o 9-2-117, Main Road, Near Gandhi Statue, Siddipet, Telangana. ...Respondent No.1
Please take notice that the petitioners have filed the above O.P for compensation for the injuries sustained by the petitioner in a road accident caused by driver of the Mahindra Bolero bearing No.TS-36-T-6406. The said O.P is posted to 12.01.2023 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsels. Otherwise the matter will be decided in your absence.
Hence this notice.
BY ORDER OF THE COURT
M.VIJAY REDDY
ADVOCATE

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.P.No. 633 OF 2022
BETWEEN
S.Alivela. ....Petitioner.
AND
Anil Electrical and Sanitary Goods Stores & Others. ....Respondents
To
Anil Electrical and Sanitary Goods Stores, rep.by. Srinivas Akula, owner of Mahindra Bolero Pick-up vehicle No. TS 36T 6406, R/o 9-2-117, Main Road, Near Gandhi Statue, Siddipet, Telangana. ...Respondent No.1
Please take notice that the petitioners have filed the above O.P for compensation for the injuries sustained by the petitioner in a road accident caused by driver of the Mahindra Bolero bearing No.TS-36-T-6406. The said O.P is posted to 12.01.2023 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsels. Otherwise the matter will be decided in your absence.
Hence this notice.
BY ORDER OF THE COURT
M.VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad. Ph:8673904549, 9330489999

క్రిస్మస్ తర్వాత బిఆర్‌ఎస్‌కు మరింత ఊపు..

- నెలాఖరు నాటికి ఆరు రాష్ట్రాల్లో కిసాన్ సెల్స్
- పలు భాషల్లో పాటలు, సాహిత్యం
- ఆంధ్రా నుంచీ సంప్రదింపులు
- కెసిఆర్‌తో పంజాబ్ సిఎం భేటి...

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కార్యకలాపాలు డిసెంబర్ నెలాఖరు నుంచి దేశ వ్యాప్తంగా ఊపందుకోనున్నాయా..? అంటే అవుననే అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. టిఆర్ఎస్ పేరును మార్చుతూ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఇటీవల అధికారికంగా సమాచారం వచ్చిన వెంటనే ఆ పార్టీ అధినేత కెసిఆర్ కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఆ వెంటనే సిఎం ఢిల్లీ పర్యటన చేపట్టిన సంగతి విదితమే. హస్తినలో ఆయన్ను అఖిలేష్ యాదవ్, కుమార స్వామి వంటి మాజీ సిఎంలు, ప్రముఖ పార్టీల అధ్యక్షులు కలిసిన సంగతి తెలిసిందే. పలు రాష్ట్రాలకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, పలు సామాజిక వర్గాల సంఘాల నేతలు, పలు రంగాలు, వృత్తులకు చెందిన మేధావులు, యువతీ యువకులు సిఎంతో భేటీ అయ్యారు. మరోవైపు ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ కిసాన్ సెల్‌లను ప్రారంభించాలని సిఎం నిర్ణయించారు. ఈ మేరకు కసరత్తులు పూర్తి చేసి... ఆయా రాష్ట్రాల్లో కార్యకలాపాలను వేగిర పరచాలంటూ పార్టీ శ్రేణులను ఆదేశించారు. వివిధ రాష్ట్రాల్లోని భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు, నేపథ్యాలను అనుసరించి అక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు ఎలాంటి విధానాలను అవలంభించాలనే అంశాలపై కెసిఆర్... ఆయా శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. నెలాఖరు నాటికి పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, కర్నాటక, ఒడిస్సా సహా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోనూ బిఆర్ఎస్ కిసాన్ సెల్‌లను ప్రారంభించనున్నట్టు ఆ పార్టీ వర్గాలు ఈ సందర్భంగా తెలిపాయి. ఇటీవల కెసిఆర్ ఢిల్లీ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు నేతలూ ఆయన్ను కలిసినట్టు తెలిసింది. వారితో సిఎం చర్చలు, సమాలోచనలు సైతం జరిపారు. ఆయనతో భేటీ అనంతరం ఉత్తరాంధ్రకు చెందిన పలువురు నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు, కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆంధ్రాలో బిఆర్ఎస్ కిసాన్ సెల్ ఏర్పాటు కానుంది.

పంజాబ్ సిఎం భగవంత్‌కు స్వాగతం పలుకుతున్న సిఎం కెసిఆర్

నెలాఖరులో ఢిల్లీలో మీడియా సమావేశం...

ఈనెలాఖరులో కెసిఆర్ మరోసారి ఢిల్లీ విమానమెక్కనున్నారు. అక్కడ జాతీయ స్థాయిలో మీడియా సమావేశాన్ని ఆయన నిర్వహించనున్నారు. ఆ సందర్భంగా బిఆర్ఎస్ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, విధి విధానాలను ఆయన ప్రకటించనున్నారు.

కెసిఆర్‌తో పంజాబ్ సిఎం భేటి...

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ మంగళవారం సిఎం కెసిఆర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌కు విచ్చేసిన మాన్‌కు కెసిఆర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిరువురూ దేశంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. తెలంగాణలో ప్రగతి, పంజాబ్ పాలన తదితరాంశాలపై ముచ్చటించారు. జాతీయ స్థాయిలో బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేసిన కెసిఆర్‌ను... పంజాబ్ సిఎం ఈ సందర్భంగా అభినందించారు.

సమావేశంలో రాజ్యసభ సభ్యుడు జోగినేపల్లి సంతోష్ కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

కుటుంబంలో సమస్యలు ఉంటాయి

- ఎమ్మెల్యేల అసంతృప్తిపై మంత్రి మల్లారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ పార్టీ ఒక పెద్ద కుటుంబం లాంటిది. కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంత్రి వైఖరిపై అధికార పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం మంత్రి తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తామంతా అన్నదమ్ముల్లా ఉంటామని.. ఇది తమ కుటుంబ సమస్య అని చెప్పారు. ఈ సమస్యను పార్టీ పెద్దలు కుటుంబ పెద్దలా చూసుకుంటారని చెప్పారు. తాను గాంధేయవాధినని ఎవరితోనూ విబేధాలు పెట్టుకోనన్నారు. అవసరమైతే తానే ఆ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్తానని, లేదంటే వారినే తన ఇంటికి లంచ్‌కు పిలుస్తానని తెలిపారు. ఈ విషయాన్ని మీడియా ఇంకా రాద్ధాంతం చేయొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రణాళిక రూపకల్పన చేశాం

- నీతి ఆయోగ్ వైస్ చైర్మెన్‌తో సోమేష్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎస్

కరీంనగర్ జిల్లాను ప్రధానంగా తీసుకుని రాష్ట్ర ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ వివరించారు. 2014లో జిఎస్‌డిపి రూ. 5.5 లక్షల కోట్ల నుంచి గతేడాది రూ. 11.58 కోట్లకు పెరిగినట్టు వివరించారు. ప్రభుత్వ రంగంలో కొత్త ఉద్యోగాల కల్పన, ప్రతీ సంవత్సరం అన్ని రంగాల్లో సాధిస్తున్న గణనీయమైన ఆర్థిక వద్ధి, అధిక జిఎస్‌డిపి పురోభివృద్ధి సాధించడం తదితర లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దారించిందని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధికి చోదకంగా జిల్లాలను రూపొందించే అంశంపై నీతి ఆయోగ్ వైస్ చైర్మెన్ సుమన్ బేరీ... మంగళవారం న్యూఢిల్లీ కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ రాజీవ్ గౌబాతో పాటు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు సాధారణంగా తమ శాఖల బడ్జెట్లు, లక్ష్యాలు మొదలైన వాటిపై దృష్టి సారిస్తూ.. సాంప్రదాయ విధానంలో పని చేస్తాయన్నారు. ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రతి శాఖ ఏవిధమైన చర్యలు చేపట్టాలో తగు విధానాలు సిద్ధం చేయాలని వివిధ శాఖలను కోరినట్టు తెలిపారు. తద్వారా సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. ఈ విషయంలో అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లతో మేధోమథన సమావేశాలు నిర్వహించామనీ, వేగవంతమైన ఆర్థిక వృద్ధిని సాధించేందుకు దోహదపడే ఉద్యోగాల కల్పన, సంస్థాగతంపై కొత్తగా దృష్టి పెట్టామని తెలిపారు. ప్రతి విభాగంలో గ్రోత్ డ్రైవర్లను గుర్తించామనీ, వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. కరీంనగర్ జిల్లా ఆర్థిక వ్యవస్థ, పురోభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమా అగర్వాల్ అందించారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఆయిల్ పామ్ సాగు, దళిత బంధు పథకాలు జిల్లా అభివృద్ధికి ఉత్ప్రేరకాలుగా గుర్తించామని, టైర్2 నగరాల ఐటి రంగం అభివృద్ధిలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఐటి టవర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, అర్వింద్‌కుమార్, అథర్ సిన్హా, జయేశ్ రంజన్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎస్‌సిడి కార్యదర్శి రాహుల్ బొజ్జా, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు ఇతర అధికారులు హాజరయ్యారు.

మేయర్ గో బ్యాక్..

- విజయలక్ష్మికి చేదు అనుభవం
- ఉప్పల్ చిలుకానగర్‌లో అడ్డుకున్న బిఆర్ఎస్ నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేయర్ విజయలక్ష్మిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

అధికార పార్టీ బిఆర్ఎస్‌లో నేతల మధ్య విబేధాలు బయటపడుతున్నాయి. ఓమంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా ఐదుగురు ఎమ్మెల్యేలు నిరసన గళం వినిపించగా.. తాజాగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మికి సొంత పార్టీ నేతల నుంచే నిరసన సెగ తగిలింది. ఉప్పల్ చిలుకానగర్ డివిజన్‌లో సుమారు రూ.రెండు కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేయడానికి వచ్చిన నగర మేయర్‌ను స్థానిక ఎమ్మెల్యే వర్గీయులు గో బ్యాక్ అంటూ అడ్డుకున్నారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పనులు ఎలా చేపడుతారంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె నర్సింగరావు, కొంపెల్లి రవీందర్, మేయర్‌ను ప్రశ్నించారు. దాంతో ఎమ్మెల్యే వర్గీయులు, మేయర్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అధికారుల సమాచారం మేరకు తాము ఇక్కడికి వచ్చామని తెలిపారు. అధికారులు.. ఎమ్మెల్యేకు సైతం సమాచారం అందించారని చెప్పారు. ఇప్పటికే పలుసార్లు కార్యక్రమాన్ని వాయిదా వేశారని.. ఎమ్మెల్యే సూచించిన రోజునే శంకుస్థాపనకు వచ్చామని ఆమె వివరించారు. అనంతరం డివిజన్‌లో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రేటర్‌లో పలు డివిజన్‌లలో డ్రయినేజీ వ్యవస్థను ఆధునికరిస్తున్నామని, అన్ని కాలనీల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని, ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి అండర్ పాస్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, ఉప కమిషనర్ అరుణకుమారి, ఇఇ నాగేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్, కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే పోరాటమే

- ప్రభుత్వానికి ఆశావర్కర్ల హెచ్చరిక
- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తమ సమస్యలు పరిష్కరించకుంటే పోరాటానికి సిద్ధమవుతామని ఆశావర్కర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆశాలకు పనికితగ్గ వేతనం చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 48 గంటల దీక్షలో భాగంగా రెండోరోజు మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశాలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద ధర్నా చేపట్టారు. అక్కడి నుంచి ఎన్‌టిఆర్ చౌరస్తా, రైల్వే కమాన్, జిల్లా పరిషత్ సుభాష్‌నగర్, దుబ్బ మీదుగా కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదని, కనీస వేతనాలు అమలు జరపకుండా వివక్షతను ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించని యెడల ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి గతంలో అధికారులు ఇచ్చిన హామీలు అమలు జరగటం లేదని వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకులు విజయ, రేణుక, శాంతి, లావణ్య, దివ్య, శోభ, నర్సు, లత తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా మద్య నిషేధాన్ని ప్రకటిస్తే..

తెలంగాణలోనూ అమలు చేస్తాం

- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశ వ్యాప్తంగా మద్యం నిషేధాన్ని ప్రకటిస్తే తెలంగాణలోనూ అమలు చేస్తామని ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో భారీ మొత్తంలో పట్టుకున్న నకిలీ మద్యం విషయంలో మంగళవారం హైదరాబాద్ హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు సరఫరా అవుతున్న నకిలీ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు చౌటుప్పల్‌లో పట్టుకున్నారని.. వారిని అభినందిస్తున్నట్టు చెప్పారు. దాదాపు రూ.2.5 కోట్ల విలువైన మద్యాన్ని అధికారులు సీజ్ చేశారన్నారు. తెలంగాణ బ్రాండ్‌ల పేరుతో ఒడిశాలోని కటక్ జిల్లా తంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అభయ్‌పూర్ అటవీ ప్రాంతంలో కల్తీ మద్యం తయారీ చేస్తున్నారన్నారు. ఇక్కడ తీగ లాగితే.. ఒడిశాలో డొంక కదిలిందన్నారు. పక్క రాష్ట్రమైనా.. సొంత రాష్ట్రమైనా నకిలీ మద్యం తయారు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగొద్దని అధికరులకు సూచించారు. ఎక్సైజ్ అధికారుల వద్ద ఆయుధాలు ఉండవని, అయినా ప్రాణానికి తెగించి ఏడాదిలోగా గ్రామాల్లో గుడుంబాను పూర్తిగా అరికట్టారని వివరించారు. ఇక ఈ ఘటనలో ఇప్పటి వరకు ప్రధాన నిందితులు బింగి బాలరాజు గౌడ్, అన్నేపల్లి కొండల్ రెడ్డి, అనుచరుడు పోరండ్ల సంజయ్ కుమార్, గునేటి గోపికృష్ణ, ఒడిశాకు చెందిన రంజిత్ సమాల్‌తో కలిపి మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారని, మిగతావారిని త్వరలోనే పట్టుకుంటారని తెలిపారు.

ఇప్పటికే అనుమానం వచ్చిన నారాయణగూడలోని ఓ మద్యం దుకాణం లైసెన్స్‌నూ రద్దు చేయించామని తెలిపారు. ఇంకా ఎవరైనా అలాంటి వారు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎ చంద్రయ్య, ఎక్సైజ్ అధికారులు టి రవీందర్ రావు, డి అరుణ్ కుమార్, సూర్యప్రకాష్‌రావు, బి హనుమంతరావు, జీవన్‌కిరణ్, ఇబ్రహీంపట్నం సిఐ శ్రీనివాస్ రెడ్డి, కల్పన, రామకృష్ణ, పి శ్రీధర్‌రావు, జి శ్రీనివాసరావు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ అధికారులను అభినందిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

శ్రీవెన్ మల్టీ-టెక్ లిమిటెడ్
ఫ్లాట్ నం: 5ఎ, 5వ అంతస్తు, కౌటిల్యా, 6-3-652, అమృత్ ఎస్టేట్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500082. ఫోన్ నం: 040-49538120.
దిగువ వారు మా కంపెనీ యొక్క ప్రమోటర్ గ్రూప్‌లో సభ్యులుగా ఉన్నారు. మేము వారిని గుర్తించలేక పోవుచున్నాము. రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపిన లేఖలు డెలివర్ కాకుండానే వెనుదిరిగినవి.

క్ర.సం:	వాటాదారు పేరు	ఈక్విటీ వాటాలు
1.	శ్రీ అమోల్ గుర్వారా	5,000
2	శ్రీమతి సునీతా గుప్త	50,000
3.	శ్రీవెన్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్	6,500

సెబీ వారి ఎల్ఓడిఆర్ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) 2015 ప్రకారం, ఒక లిస్టెడ్ కంపెనీ అనునది ప్రమోటర్ గ్రూప్, డిజైనేటెడ్ వ్యక్తులు మరియు డైరెక్టర్స్ యొక్క సభ్యులతో సహా ప్రమోటర్ల పాన్ నంబరుతోసహా సమాచారాన్ని సమకూర్చుతుంది; మరియు ఎంపికచేసిన డిజైనేటెడ్ డిపాజిటరీకు పిఐటి రెగ్యులేషన్స్ (సెబీ సర్క్యులర్ రెఫరెన్స్ నం. సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/డిసిఆర్1/సిఐఆర్/పి/2018/85 తేది: మే 28, 2018, సవరణ యొక్క నియమాలలో) ప్రకారం, కంపెనీ స్వంత- ధృవీకరణతో పాన్ కార్డులు వంటి ప్రమోటర్స్ వివరాలు సమకూర్చుతుంది.
అందుకుగాను, వారి సంప్రదించాల్సిన వివరాలతో వెంటనే మా చిరునామాకు స్వంత-ధృవీకరణ పాన్ కార్డులను పంపవలసిందిగా మేము వారిని కోరుచున్నాము. దానిని పొందుటలో విఫలం చెందిన పక్షంలో, మేము ఈ విషయాన్ని బాంబే స్టాక్ ఎక్స్చేంజి లిమిటెడ్‌కు మరియు తదుపరి చర్యలు కొరకు డిపాజిటరీస్‌కు తెలియజేస్తాము.
తేది: 20.12.2022
ప్రదేశం: హైదరాబాద్
వి.వి.సుబ్రమణ్యం
డైరెక్టర్

బడికి పంపించేదాక వెళ్లేది లేదు

- విద్యార్థి ఇంటి వద్ద ఉపాధ్యాయుడు ప్రవీణ్ బైఠాయింపు
- గురువు పట్టుదలకు తలొగ్గిన తల్లిదండ్రులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పది రోజులుగా ఓ విద్యార్థి బడికి రాకపోవడంతో.. తల్లిదండ్రులు వారి కుమారుడిని బడికి పంపించేదాక వెళ్లేది లేదంటూ విద్యార్థి ఇంటి ఎదుట ఉపాధ్యాయుడు బైఠాయించిన సంఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన జెరిపోతుల నవీన్ స్థానిక బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. పదో తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రభుత్వాధికారులు ఆదేశాలు జారీ చేశారు. పది రోజులుగా విద్యార్థి నవీన్ బడికి రావడంలేదు. దాంతో ఉపాధ్యాయుడు బివి ప్రవీణ్ విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను సంప్రదించి చదువు ప్రాధాన్యతను వివరించారు. తమ కుమారుడిని బడికి పంపించడానికి తల్లిదండ్రులు ససేమిరా అనడంతో.. బడికి పంపించేదాక వెళ్లేది లేదంటూ విద్యార్థి ఇంటి ఎదుట ఉపాధ్యాయుడు ప్రవీణ్ బైఠాయించారు. విద్యార్థి భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడి తపనను తల్లిదండ్రులు గుర్తించారు. ఎట్టకేలకు తమ కుమారుడిని ఉపాధ్యాయుడితో బడికి సాగనంపారు. తల్లిదండ్రుల అశ్రద్ధతోనే వారి పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందని ఉపాధ్యాయులు మండలిస్తున్నారు. ప్రవీణ్ పట్టుదలను తోటి ఉపాధ్యాయ బృందం అభినందించారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ బివి ప్రవీణ్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల భవిష్యత్తు కోసం పరితపిస్తే కార్పొరేట్ విద్యాసంస్థలను తల్లిదండ్రులు ఆశ్రయించడం తగ్గుముఖం పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థి ఇంటి ముందు బైఠాయించిన ఉపాధ్యాయుడు

NOTICE
IN THE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B.NAGAR / NTR NAGAR
OS No.322 Of 2022
Between:
Bank of Baroda, Gurramguda Branch ...Plaintiff
Vs.
Kethavath Vijaya ...Defendant
To
Kethavath Vijaya W/o Motilal, R/o Plot No.330 Ground floor, 2nd portion, Aditya Nagar, Gurramguda village, Balapur Mandal, Rangareddy District-501510
Take notice that the named Plaintiff bank has filed money suit against you for recovery of Rs.9,53,444-11 ps, and the Suit stands posted to 30/12/2022 and you are required to appear on **30/12/2022** at **10.30** a.m. and file written statement. In default, the suit will be heard and determined In your absence.
D.R. KULKARNI,
Advocate/Counsel for the Plaintiff, 1-8-1224, LIG, Baghlingampally, Hyderabad-500 044.
Mobile : 9849814411

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT, AT::HYDERABAD
O.P.No. 628 OF 2022
BETWEEN
K.Sathaiah. ….Petitioner.
AND
Anil Electrical and Sanitary Goods Stores & Others. ...Respondents
To
Anil Electrical and Sanitary Goods Stores, rep.by. Srinivas Akula, owner of Mahindra Bolero Pick-up vehicle No. TS 36T 6406, R/o 9-2-117, Main Road, Near Gandhi Statue, Siddipet, Telangana. ...Respondent No.1
Please take notice that the petitioners have filed the above O.P for compensation for the injuries sustained by the petitioner in a road accident caused by driver of the Mahindra Bolero bearing No.TS-36-T-6406. The said O.P is posted to 12.01.2023 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsels. Otherwise the matter will be decided in your absence.
Hence this notice.
BY ORDER OF THE COURT
M.VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad. Ph:8673904549, 9330489999

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.P.No. 629 OF 2022
BETWEEN
N.Shiva Prasad ....Petitioner.
AND
Anil Electrical and Sanitary Goods Stores & Others. ...Respondents
To
Anil Electrical and Sanitary Goods Stores, rep.by. Srinivas Akula, owner of Mahindra Bolero Pick-up vehicle No. TS 36T 6406, R/o 9-2-117, Main Road, Near Gandhi Statue, Siddipet, Telangana. ...Respondent No.1
Please take notice that the petitioners have filed the above O.P for compensation for the injuries sustained by the petitioner in a road accident caused by driver of the Mahindra Bolero bearing No.TS-36-T-6406. The said O.P is posted to 12.01.2023 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsels. Otherwise the matter will be decided in your absence.
Hence this notice.
BY ORDER OF THE COURT
M.VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad. Ph:8673904549, 9330489999

NOTICE
IN THE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B.NAGAR / NTR NAGAR
O.S. No. 321 Of 2022
Between:
Bank of Baroda, Gurramguda Branch ...Plaintiff
Vs.
M/s. Chandhini Food Products rep by its proprietor Sabarat Sajitha 2 Others ...Defendants
To
1.M/s. Chandhini Food Products rep by its proprietor Sabarat Sajitha, R/o H.No.9,10 Jayasurya patnam, Nadergul, Gurramguda village, Balapur Mandal, Rangareddy District - 501510
2.Shiva Kumar s/o Chandru, age Major R/o.17-1-391/C/18, Krishananagar colony, Saidabad, Hyderabad-500059
3.Nenavath Raghu s/o Ramjanenavath, age Major, R/o 4-68 Sri Sai Raghavendra Homes, Nadergul, Balapur Mandal, Rangareddy District-501510
Take notice that the above name Plaintiff bank has filed money suit against you for recovery of Rs.12,20,044-18 ps, and the Suit stands posted to 30/12/2022 and you are required to appear on **30/12/2022** at **10.30** a.m. and file written statement. In default, the suit will be heard and determined In your absence.
D.R. KULKARNI,
Advocate/Counsel for the Plaintiff, 1-8-1224, LIG, Baghlingampally, Hyderabad-500 044.
Mobile : 9849814411

మహాసభకు సిద్దిపేట ముస్తాబు

- నేటి నుంచి సిఐటియు రాష్ట్ర 4వ మహాసభ
- 33 జిల్లాల నుంచి 700 మంది ప్రతినిధులు, పరిశీలకులు
- సిఐటియు అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు హేమలత, తపన్‌సేన్ హాజరు
- 23న జరిగే బహిరంగ సభకు కేరళ కార్మిక మంత్రి శివమ్‌కుట్టి రాక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఐటియు రాష్ట్ర మహాసభకు సిద్దిపేట పట్టణం ముస్తాబైంది. ఈ నెల 21, 22, 23 తేదీల్లో సిద్దిపేట పట్టణంలో తొలిసారిగా జరుగనున్న సిఐటియు రాష్ట్ర 4వ మహాసభకు ఆహ్వాన సంఘం భారీ ఏర్పాట్లు చేసింది. రెడ్డి సంక్షేమ సంఘంలో మూడ్రోజుల పాటు జరిగే ప్రతినిధుల సభకు మల్లు స్వరాజ్యం నగర్‌గా, ప్రభుత డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ప్రాంగణంగా నామకరణం చేశారు. ఈ మహాసభకు 33 జిల్లాల నుంచి లక్షలాది సభ్యత్వం కల్గిన కార్మికులకు ప్రతినిధులుగా 700 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరుకున్నారు. మహాసభ ప్రారంభ సభకు సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఉపాధ్యక్షులు సాయిబాబు హాజరుకున్నారు. ఉదయం పది గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. ప్రతినిధుల సభల్ని జాతీయ నాయకులు ప్రారంభిస్తారు. మహాసభలకు ఎంపి, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు, టిఎన్‌జిఒ రాష్ట్ర నాయకులు, ఇతర ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొని సౌహార్ద సందేశాలివ్వనున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చుక్క రాములు, గోపాలస్వామి, ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, ఎల్లయ్య ఇతర బాధ్యులు మహాసభ ఏర్పాట్ల కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

మహాసభకు ఏర్పాట్లు చేస్తున్న సిఐటియు నాయకులు

ఏర్పాట్లు పూర్తి

రాష్ట్ర మహాసభ జయప్రదం కోసం నెల రోజులుగా సిద్దిపేట పట్టణంలో గోడరాతలు, వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి మహాసభల్లో పాల్గొననున్న ప్రతినిధుల కోసం స్థానిక శివమ్స్ ఫంక్షన్ హాల్‌లో వసతుల కోసం ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బ్యానర్లు, ఫ్లెక్సీలు, సిఐటియు తోరణాలు, జెండాలతో అలంకరించారు. మూడు రోజులు పాటు వసతితో పాటు భోజనాలు, టిఫిన్స్, టీ, స్నాక్స్ వంటి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిఐటియు అనుబంధ సంఘాలైన అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, గ్రామ పంచాయతీ, వివిధ కంపెనీల యూనియన్లు, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ, బీడీ కార్మిక సంఘాలు మహాసభ జయప్రదం కోసం హర్నిశలు కృషి చేస్తున్నాయి.

23న బహిరంగ సభ

రాష్ట్ర మహాసభ సందర్భంగా ఈ నెల 23న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మధ్యాహ్నం రెండు గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ముందుగా పట్టణంలోని హైస్కూల్ నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బహిరంగ సభాస్థలి వరకు కార్మికులు భారీగా ర్యాలీ నిర్వహించనున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాల్లోని కార్మికవర్గం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు భారీగా తరలిరానున్నారు. ఈ బహిరంగ సభకు కేరళ కార్మిక శాఖ మంత్రి శివంకుట్టి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

వాపెజ్ ఆఫ్ థాట్ ఆంగ్ల కవితా సంపుటి అవిష్కరిస్తున్న మాజీ న్యాయమూర్తి

వ్యవస్థల పతనాన్ని కాపాడాల్సింది న్యాయ వ్యవస్తే

- హైకోరు మాజీ న్యాయమూర్తి చల్లా కోదండరాం

ప్రజాశక్తి - కల్చరల్

రాజకీయ విధానం వల్లే కార్యనిర్వాహక వ్యవస్థ పతనావస్థలో ఉందని.. ఈ పరిస్థితులలో నేడు న్యాయ వ్యవస్థనే సమాజాన్ని సక్రమ మార్గంలో నడిపించాల్సిన బాధ్యత వుందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి చల్లా కోదండరాం అన్నారు. ఇందుకు ఉత్తములు న్యాయమూర్తులుగా ఎంపిక కావాలని ఆయన చెప్పారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళావేదికపై డాక్టర్ సాగి వెంకట రామకృష్ణ రచించిన వాఏజ్ ఆఫ్ థాట్ ఆంగ్ల కవితా సంపుటి అవిస్కరణ సభ మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ చల్లా కోదండరాం సంపుటిని అవిస్కరించి మాట్లాడారు. నేడు సామాజిక నిర్మాణం అపసవ్యంగా ఉందని.. ప్రతి వ్యక్తి వారికి వారే సక్రమంగా ప్రవర్తించవలసిన అవసరం ఏర్పడిందన్నారు ఇందుకు వ్యక్తికి శీలం ముఖ్యమన్నారు. శీలం నేర్పవలసింది తల్లిదండ్రులు లేనని, రామకృష్ణ వంటి కవుల సాహిత్యం దోహదం చేస్తుందన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ గాయకుడు త్రినాధరావు మాట్లాడుతూ.. రామకృష్ణ ఆలోచనల ప్రయాణంలో ఎన్నో అనుభవాలను కవితా రూపంలో పంచుకొన్నరని వివరించారు. ఈ కార్యక్రమంలో రంగస్థల ప్రముఖులు ధార సత్యనారాయణ శర్మ, గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన రావు, న్యాయవాదీ శ్రీపతి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బోయి భీమన్న రచనలు సమకాలీనం

- ఆచార్య కొలకలూరి ఇనాక్

ప్రజాశక్తి - కల్చరల్

బోయి భీమన్న రాసిన గుడిసెలు కాలి పోతున్నాయి కావ్యం, పాలేరు నాటకం లాంటి ఆయన రచనలు సమకాలీనమని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. విమల సాహితీ సమితి నిర్వహణలో శ్రీత్యాగరాయ గాన సభలోని కళా లలిత వేదికపై పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న వర్ధంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఇనాక్ మాట్లాడూతూ నోటు తీసుకుని వోటు వేసే పరిస్థితికి కారణం పూటకి గడవని పేదలు వుండటమేనని అన్నారు. రాబోయే కాలంలో ప్రజాస్వామ్య దేశమట మనది అనే స్థితి వస్తుందేమో అన్న ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షత వహించిన కవి బిక్కి కృష్ణ మాట్లాడుతూ.. ప్రేమ తత్వం, జాతీయ భావ జాలం, కుల వ్యవస్థ, అంబెద్కర్ ఆలోచన లు మేళవింపు భీమన్న సాహిత్యమని అన్నారు. ప్రముఖ కవి డాక్టర్ కావడి ఎల్లయ్యను ఆత్మీయ సత్కారం చేశారు. రచయిత్రి శైలజ మిత్ర, దేవయ్య, అనువాదకుడు డాక్టర్ రత్నాకర్ తదితరులు పాల్గొన్న సభలో నిర్వాహకులు జల్లి విద్యాధర రావు భీమన్నపై స్మారక ఉపన్యాసం చేశారు. కవి పెద్దూరి వెంకట దాసు ఆధ్వర్యంలో 30 మంది కవులు సమసమాజ ఆవశ్యకతపై కవితాలు చదివి వినిపించారు.

ప్రగతిశీల భావాల తొలి నవల మాలపల్లి

ప్రజాశక్తి - కల్చరల్

ప్రగతిశీల భావాలు అభ్యదయ ఆలోచనలతో తెలుగు భాషలోనే కాక ఇతర భాషా సాహిత్యంలోనూ వెలువడిన తొలి నవల మాలపల్లి అని సీనియర్ జర్నలిస్ట్ జయసూర్య అన్నారు. ఆ నవలను రచించిన ఉన్నవ లక్ష్మీనారాయణ హరిజన, దీన పక్షపాతి అని వివరించారు. శ్రీత్యాగరాయ గాన సభలోని కళాసుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి సమావేశం జరిగింది. ప్రధాన వక్తగా జయ సూర్య పాల్గొని మాట్లాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా అంటరాని తనం నిర్మూలనకు వంద ఏళ్ల క్రితమే సాహిత్యం ద్వారాను క్రియాశీలకంగాను ఉద్యమించిన చైతన్యశీలి ఉన్నవ అని కొనియాడారు. సామాజిక సేవకురాలు ఆత్మీయ నిర్మల మాట్లాడుతూ.. వంద ఏళ్ల క్రితమే న్యాయ శాస్త్రంలో పట్టా తీసుకుని ప్రజల పక్షాన ముఖ్యంగా దళితులు, స్త్రీ ల అభ్యున్నతి కోసం శ్రమించిన ఉన్నవ మహర్ధి వంటి వారని అన్నారు. ఇలాంటి మహనీయులను గుర్తు చేస్తున్న గానసభ కృషిని అభినందించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గాయని ఉష, సంఘ్ సేవకుడు గిరి ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో టిడిపి శంఖారావం

- చంద్రబాబు, కాసాని హాజరు

ప్రజాశక్తి-హైదరాబాద్

టిడిపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభ జరగనుంది. పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగే ఈ సభకు ముఖ్యఅతిథిగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ సభలో రాష్ట్ర ఇన్‌ఛార్జ్ కంభంపాటి రామమోహన్ రావు, పొలిట్‌బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ పార్లమెంట్ల కార్యవర్గాలు పాల్గొంటారు. కావున మీరు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్అండ్‌బి నిర్మాణాలపై మంత్రి వేముల సమీక్ష

ప్రజాశక్తి-హైదరాబాద్

ఆర్అండ్‌బి శాఖ అధ్వర్యంలో నిర్మాణమవుతున్న పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై హైద్రాబాద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న, నిర్మించతలపెట్టిన పలు కట్టడాలపై మంత్రి సమీక్షించారు. హుస్సేన్ సాగర్ ఒడ్డున నిర్మిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. దాంతోపాటు... నిర్మాణ ప్రాంగణంలో అంబేద్కర్ గారి జీవిత చరిత్రను వివరిస్తూ ప్రధాన ఆకర్షణగా నిలిచే మ్యూజియం ఫోటో గ్యాలరీ, ఆయన ప్రసంగాల వీడియోలు, సినిమా ప్రదర్శించే థియేటర్, ప్రాంగణం ముందు భాగంలో పార్లమెంట్ ఆకృతిలో వచ్చే నిర్మాణాల పురోగతిపైనా సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అంటే అపార గౌరవమని చెప్పారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి వారి స్మృతివనం ప్రారంభించుకునే విధంగా నిర్మాణం పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. సిఎం కెసిఆర్ విధించిన నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. సూర్యాపేటతో పాటు పలు జిల్లాల సమీకృత కలెక్టరేట్ల నిర్మాణ పురోగతిపై, ప్రారంభానికి సిద్దంగా ఉన్న నూతన కలెక్టరేట్లపై చర్చించారు.

కొన్నేళ్లుగా 'పున్న స్వామి' దందా

- యథేచ్ఛగా నిషేధిత పురుగుమందుల అమ్మకాలు
- విచారణ చేపడతాం : ఎఒ ఐలయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'పున్న స్వామి' ఆయిల్ పెస్టిసైడ్ మందులను ప్రభుత్వం నిషేధించినప్పటికీ రైతులు ఎగబడి కొంటుండటంతో అవసరాలను ఆసరా చేసుకున్న కంపెనీ యథేచ్ఛగా అమ్మకాలు చేపడుతోంది. జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా నిషేధిత 'పున్న స్వామి' పురుగు మందులు తెప్పించి అమ్మకాలు చేపడుతున్నాడు. ఈ తతంగం కొన్నేళ్లుగా కొనసాగిస్తున్నాడు. మేడ్చల్‌లో తయారైన ఈ మందులను అతని వ్యక్తిగత కారులో గాంధీనగర్ గ్రామానికి తెప్పిస్తాడు. అప్పటికే మందులు కావాల్సిన వారికి ఆ వ్యక్తి ఫోన్ చేసి తమ ఇంట్లో ఉండాలని చెబుతాడు. మందుల పెట్టెలు రావడంతో అధిక ధరకు విక్రయించి అరగంటలో వచ్చిన మందులు అమ్మేస్తాడు. ఇలా కొన్నేంళ్లుగా యథేచ్ఛగా దందా సాగిస్తున్నాడని గాంధీనగర్ గ్రామస్తులు తెలిపారు. పున్న స్వామి మందులను నర్సంపేట, భూపాలపల్లి, చిట్యాల, మొగుళ్లపల్లి, ములుగు, రేగొండ, గణపురం ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని మండలాల రైతులు కొనుగోలు చేస్తున్నారు. దీనిని ఆసరా చేసుకున్న సదరు వ్యక్తి అధిక మొత్తంలో నిషేధిత పురుగుమందుల కాటన్ పెట్టెలు తెప్పించి రైతులకు విక్రయిస్తున్నాడు. పున్న స్వామి కంపెనీలో 25 రకాల ప్రొడక్ట్స్ ఉంటాయని, వాటిలో రెండు రకాల మందులు ప్రమాదకరంగా ఉన్నాయని ప్రభుత్వం ఆ మందులను నిషేధించింది. నిషేధించిన మందులు పంటలకు బాగా పనిచేస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు వాటిని అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కాగా ఆ మందులు సోమవారం గాంధీనగర్ గ్రామానికి చేరుకోగా అప్పటికే అక్కడికి రైతులు భారీ సంఖ్యలో చేరుకోగా సదరు వ్యక్తి అరగంటలో పురుగుమందుల కాటన్లు అమ్మేసి ప్రదేశాన్ని ఖాళీ చేయించడం గమనార్హం.

నిషేధిత మందులు అమ్మిన వ్యక్తిని అరెస్టు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

గాంధీనగర్ కేంద్రంగా ప్రభుత్వ నిషేధిత మందులు అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేయాలి. రైతుల అవసరాలను ఆసరా చేసుకున్న సదరు వ్యక్తి ఆయన ఇంట్లోకి మందులను తీసుకొచ్చి ఏ విధంగా అమ్ముతాడు. మందులు పెట్టిన ఇంటిని సీజ్ చేసి, సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

విచారణ చేపడతాం : ఎఒ ఐలయ్య, గణపురం

మండలంలో నిషేధిత మందుల అమ్మకాలపై నిరంతరం నిఘా పెట్టి చర్యలు తీసుకుంటున్నాం. కొందరు రైతులు కావాలనే పున్న స్వామి నిషేధిత మందులు తెచ్చుకుంటున్నట్టు మా దృష్టికి వచ్చింది. నిషేధిత మందులు వాడకుండా రైతులకు అవగాహన కల్పిస్తాం. పున్న స్వామి నిషేధిత పురుగుమందుల అమ్మకాలపై విచారణ చేపట్టి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం.

వాహనాలపై భరించలేని పన్నులు

- భారత్‌లోనే అతి ఎక్కువ
- ఇలాగైతే వృద్ధి కష్టమే
- మారుతి సుజుకి ఛైర్మన్ భార్గవ ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లో వాహనాలపై పన్ను రేట్లు భరించలేని స్థాయిలో ఉన్నాయని దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఛైర్మన్ ఆర్‌సి భార్గవ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లోనే వాహనాలపై అత్యధికంగా పన్నులు ఉన్నాయని వెల్లడించారు. ఈ వ్యవస్థ ఇలాగే కొనసాగితే వృద్ధి కష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. వాహన రంగానికి సంబంధించిన పలు విషయాలను వెల్లడించారు. కార్ల పరిమాణాన్ని బట్టి ఇక్కడ వేర్వేరు పన్నులు వేస్తున్నారని తెలిపారు. వాటిని కనీస స్థాయికి హేతుబద్ధీకరించాలని సూచించారు. అధిక పన్నులతో వాహన పరిశ్రమ పురోగతి సాధించలేదన్నారు. ఈ అంశాన్ని పూర్తిగా పాలకులు, రాజకీయ నేతల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.



ప్రస్తుతం వాహనాలపై 28 శాతం జిఎస్‌టితో పాటు వాహన రకాన్ని బట్టి 1 శాతం నుంచి 22 శాతం వరకు అదనపు సెస్సును విధిస్తున్నారు. పూర్తిగా తయారు చేసిన యూనిట్లుగా దిగుమతి చేసుకున్న కార్లపై ఇంజిన్ పరిమాణం, ధర, బీమా, రవాణా తదితర అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని 60 శాతం నుంచి 100 శాతం మధ్య కస్టమ్స్ సుంకాన్ని విధిస్తున్నారు. అన్ని రకాల విద్యుత్ వాహనాలపై మాత్రం ఎలాంటి తేడా లేకుండా 5 శాతం జిఎస్‌టి అమల్లో ఉంది.

"పెద్ద కార్లతో పోలిస్తే చిన్న కార్లపైనే నియంత్రణ, నిబంధనలు ఎక్కువగా ఉన్నాయి. చిన్న కార్ల కొనుగోళ్లు ఇది వరకు స్థాయిలో జరగడం లేదు. అందుకే దేశంలో పెద్ద కార్లకే ఎక్కువ డిమాండ్ ఉంది. ఈ పరిశ్రమ స్థిర అభివృద్ధిని సాధించాలంటే కొనుగోలుదారులు పెరగాలి. భారత తయారీ రంగం వేగంగా వృద్ధిని సాధిస్తేనే ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. ప్రధాని మోడీ నేతత్వంలోని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతున్నప్పటికీ అంతగా ఫలితాలు రావడం లేదు. వాహన పరిశ్రమలో ఆరోగ్యకరమైన వద్ధి నమోదు కావాల్సిన అవసరం ఉంది." అని భార్గవ తెలిపారు. "ఈ నెల 18న జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్ (ఎస్‌యువి)లకు అన్ని రాష్ట్రాల్లో ఒకే నిర్వచనం ఇవ్వాలని నిర్ణయించింది. 1500సిసికి పైగా సామర్థ్యం గల ఇంజిన్, 4000 మిమీ పొడవు, 170మిమీ గ్రౌండ్ క్లియరెన్స్ గల అన్ని కార్లకు 28 శాతం జిఎస్‌టి, 22 శాతం సెస్ వర్తిస్తుంది. దీని ప్రకారం మొత్తం పన్నులు 50 శాతానికి చేరుకుంటాయి. 50 శాతం పన్నుల వ్యవస్థతో భారత్ వాహన పరిశ్రమ వృద్ధిని సాధించలేదు." అని భార్గవ పేర్కొన్నారు.

డ్రగ్స్ టెస్టుకు ఓకే.. చెప్పు దెబ్బలకు సిద్ధమేనా?

- బండి సంజయ్‌కి మంత్రి కెటిఆర్ సవాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'డ్రగ్స్ పరీక్ష కోసం రక్తం ఇచ్చేందుకు నేను సిద్ధం. అవసరమైతే జుట్టు, గోర్లు, కిడ్నీ కూడా ఇస్తా.. చిత్తశుద్ధితో బయటకు వస్తా.. డ్రగ్స్ వాడినట్టు తేలకపోతే చెప్పు దెబ్బలు తినేందుకు సిద్ధమేనా.. కరీంనగర్ చౌరస్తాలో ఆయన చెప్పుతో ఆయనే కొట్టుకుంటారా..? కరీంనగర్‌లోనే ఉంటా.. ఏ డాక్టర్‌ను తెచ్చుకుంటావో తెచ్చుకో' అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై ఐటి శాఖ మంత్రి కెటిఆర్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి కెటిఆర్.. బిజెపి లక్ష్యంగా విమర్శలు సంధించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలో మంత్రి కెటిఆర్ పర్యటించారు. సెస్ ఎన్నికల్లో భాగంగా.. సిరిసిల్లలో మంత్రి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వేట కుక్కల్లాంటి కేంద్ర సంస్థలను ఉసుగొలుపుతారని తమకు ముందే తెలుసని.. మద్యం కేసులో కవితను విచారించటంపై కెటిఆర్ స్పందించారు. బండి సంజయ్ కరీంనగర్‌కు ఏం చేశారో చెప్పడానికి చేతకాదు.. కానీ అరుపులు, పెడబొబ్బలు పెడుతున్నారని విమర్శించారు.

'భైంసాను దత్తత తీసుకున్న అంటున్నావు తీసుకో.. కానీ నీవు గెలిచిన నియోజకవర్గంలో ఏం చేశావు' అంటూ సంజయ్‌ని ప్రశ్నించారు. ట్రిబుల్

ఐటీనీ తీసుకురాలేకపోయావంటూ ఎద్దేవా చేశారు. ఈ ఎంపికి ఇప్పుడు వచ్చే బడ్జెట్ చివరి అవకాశం అని, ఇప్పటికైనా కరీంనగర్ ప్రజలకు ఏమైనా తీసుకురావాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడేందుకు కనీసం హిందీ, ఇంగ్లీష్ రాని ఎంపి ఉండటం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎనిమిదేళ్లుగా సెస్ ముందుకు వెళ్తుందన్నారు. 2014 వరకు 34సబ్ స్టేషన్‌లు మాత్రమే వున్నాయని, 2014 తర్వాత అదనంగా 31సబ్ స్టేషన్‌లు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత వచ్చాయన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు అయినాయో, అప్పుడు ఎన్ని సందర్భాల్లో కరెంటు పోతే సబ్‌స్టేషన్ సిబ్బందిని బంధించారో గుర్తు చేసుకోవాలన్నారు. సిరిసిల్ల సెస్ ఎన్నికల్లో ఓటు వేసేది రైతులు, కార్మికులని, వారు ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. నేతన్న కార్మికులకు, రైతులకు బిజెపి ఏమైనా చేసిందా అంటూ ప్రశ్నించారు.

గూగుల్‌తో వ్యవసాయ భూముల డిజిటలైజేషన్

హైదరాబాద్ : కృత్రిమ మేధా (ఎఐ) ద్వారా వ్యవసాయ భూముల డిజిటైజేషన్‌కు తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వనున్నట్లు గూగుల్ తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్నట్లు పేర్కొంది. భారత్ డిజిటల్ దత్తత దశ మార్పునకు మంగళవారం ఎఐ ఫర్ ఇండియా పేరుతో కొత్త ఏకీకత కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొంది. ఇంటర్నెట్‌లో భాషాపరమైన సమస్యలను పరిష్కరించడం, తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో వ్యవసాయ భూముల డిజిటలైజేషన్‌కు మద్దతు ఇవ్వడం, పెట్టుబడులను ముందుకు తీసుకెళ్లడం దీని లక్ష్యాలని పేర్కొంది. కెమెరా, వాయిస్ ఉపయోగించి కొత్త శోధన సామర్థ్యాలపై దష్టి పెడుతున్నట్లు పేర్కొంది. గూగుల్ పేలో సురక్షితమైన డిజిటల్ చెల్లింపుల కోసం.. మోసాలను గుర్తించే సరికొత్త నమూనాను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపింది. ముఖ్యమైన డిజిటల్ డాక్యుమెంట్లను ప్రయివేటుగా సురక్షితంగా, సులభంగా యాక్సెస్ చేసుకోవడానికి ఆండ్రాయిడ్‌పై గూగుల్ యాప్ ద్వారా ఫైళ్లలో డిజిలాకర్‌తో ఇంటిగ్రేషన్ కూడా తీసుకొస్తోన్నట్లు పేర్కొంది."వివిధ రంగాలలో పరివర్తన ప్రభావాన్ని నడిపించడానికి ప్రభుత్వాలకు ఎఐ ఒక శక్తివంతమైన సాధనం. ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూనే వ్యవసాయానికి ఆర్థిక సహకారాన్ని పెంచడానికి మేము ఎఐని సమర్థంగా ఉపయోగించాలనుకుంటున్నాము. గూగుల్‌తో మా సహకారం క్షేత్ర స్థాయిలో వ్యవసాయ పరిష్కారాలను ఎనేబుల్ చేయడంలో, ఆ డేటాను విస్తత పర్యావరణ వ్యవస్థతో పంచుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా వాల్యూ చైన్ అంతటా పాల్గొనేవారు దీనివల్ల ప్రయోజనం పొందుతారు" అని తెలంగాణ రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగం డైరెక్టర్ రమాదేవి పేర్కొన్నారు.

ఆన్‌లైన్ కింగ్ 567 క్యాసినో ఆడి..

- రూ.92లక్షలు పొగొట్టుకున్న డిగ్రీ విద్యార్థి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆన్‌లైన్ గేమ్ కింగ్ 567 క్యాసినో ఆడి ఓ డిగ్రీ విద్యార్థి రూ.92 లక్షలు పొగొట్టుకున్నాడు. విద్యార్థి అమాయకత్వాన్ని సైబర్ కేటుగాళ్లు ఆసరాగా తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన చన్వెల్లి శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మికు ఇద్దరు సంతానం, వ్యవసాయ కుటుంబం. పెద్ద కుమారుడు శ్రీపాల్‌రెడ్డి బీటెక్ చదువుతుండగా, చిన్న కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి నగరంలోని ఓ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వీరికి వంశపారపర్యంగా సీతారాంపూర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయానికి చెందిన తొమ్మిదెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని సాగు చేసుకుంటూ గ్రామంలోనే ఉంటూ పిల్లలను ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ పంపారు. గతేడాది సీతారాంపూర్ గ్రామానికి చెందిన దేవాలయం భూములను తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిఎస్‌ఐఐసి) ఎకరానికి రూ.10.50 లక్షల చొప్పున రైతులకు ఇచ్చి గ్రామంలోని భూమిని సేకరించారు. ఆ సమయంలో శ్రీనివాస్ రెడ్డికి చెందిన బ్యాంక్ ఖాతాలో రూ.42.50 లక్షలు, విజయలక్ష్మి ఖాతాలో రూ.42.50లక్షలు అధికారులు జమా చేశారు. అయితే శంషాబాద్ మండలం మల్లాపూర్ గ్రామంలో అర ఎకరం భూమిని రూ.70 లక్షలకు ధర చేసి, రూ.20 లక్షలు అడ్వాన్స్ ఇచ్చారు. మల్లాపూర్‌లో కొనుగోలు చేసిన భూమికి డబ్బులు కట్టాలని చెప్పి తండ్రి ఖాతా నుంచి హర్షవర్ధన్‌రెడ్డి ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు.

రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరించిన క్రోమా

ప్రజాశక్తి-హైదరాబాద్

టాటా గ్రూపునకు చెందిన ఎలక్ట్రానిక్స్ రిటైలర్ క్రోమా రాష్ట్రంలో తన కార్యకలాపాలను విస్తరించినట్లు ప్రకటించింది. కొత్తగా మహబూబ్‌నగర్‌లో, కరీంనగర్‌లో నూతన స్టోర్లను తెరిచినట్లు వెల్లడించింది. ఈ స్టోర్లలో 550కు పైగా బ్రాండ్లతో 16వేల ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. వ్యవసాయ రంగంలో కీలకంగా ఉన్న మహబూబ్‌నగర్, గ్రానైట్ పరిశ్రమకు ఖ్యాతి గడించిన కరీంనగర్‌లో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ వృద్ధికి అపార అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

టాటా ఎఐఎతో వైటాలిటీ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : బీమా సంస్థల్లో ఒక్కటైన టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఎఐఎ) తమ జీవిత బీమా పరిష్కారలను మరింతగా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా వినూత్నమైన వెల్‌నెస్ ప్రోగ్రామ్ టాటా ఎఐఎ వైటాలిటీ ఆవిష్కరించినట్లు పేర్కొంది. దీంతో వినియోగదారులు ఆరోగ్యవంతమైన జీవనశైలి స్వీకరించడంతో పాటుగా అదనపు ప్రయోజనాలనూ పొందగలరని ఆశిస్తున్నామని టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ వెంకీ అయ్యర్ పేర్కొన్నారు. టాటా ఎఐఎతో భాగస్వామ్యం చేసుకోవడంతో ఇప్పటికే 40 దేశాలలో కార్యకలాపాలనందిస్తున్న తాము భారతదేశంలోనూ కార్యకలాపాలను ప్రారంభించినట్లయ్యిందని వైటాలిటీ గ్లోబల్ సిఇఒ బార్రీ స్వార్ట్ బెర్గ్ పేర్కొన్నారు.

లెమ్నిస్క్‌లో ఎయిర్‌టెల్‌కు వాటాలు

ప్రజాశక్తి-హైదరాబాద్

ఇమ్మెన్‌సిటస్ ప్రయివేటు లిమిటెడ్‌కు చెందిన స్టార్టప్ లెమ్‌నిస్క్‌లో భారతీ ఎయిర్‌టెల్ ఎనిమిది శాతం వాటాలను స్వాధీనం చేసుకుంది. స్టార్టప్ అక్సలేటర్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇందులో వాటాలు కొనుగోలు చేసినట్లు ఎయిర్‌టెల్ పేర్కొంది. లెమ్నిస్క్‌కు సింగపూర్, దుబాయి, బోస్టన్, బెంగళూరులో కార్యాలయాలు ఉన్నాయి. అయితే ఈ సంస్థలోని వాటాలను ఎంత మొత్తానికి కొనుగోలు చేసిన విషయాన్ని ఎయిర్‌టెల్ వెల్లడించలేదు. లెమ్నిస్క్ రియల్ టైం మార్కెటింగ్ ఆటోమేషన్, సెక్యూర్ కస్టమర్ డాటాను అందిస్తుంది.

హెచ్‌డిఎఫ్‌సి రుణాలు ప్రియం

ముంబయి : ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేటును 35 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు తెలిపింది. దీంతో కనీస రేటు 8.65 శాతానికి చేరిందని పేర్కొంది. కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 20 నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. 800 పైన సిబిల్ స్కోర్ కలిగిన వారికి గహ రుణాలపై 8.65 శాతం వడ్డీ ఉంటుందని పేర్కొంది.

ఐడిబిఐ బ్యాంక్ కొనుగోలు దారులకు బంఫర్ ఆఫర్..!

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఐడిబిఐ బ్యాంక్ కొనుగోలుదారులకు కేంద్ర ప్రభుత్వం బంఫర్ ఆఫర్ ప్రకటించే యోచనలో ఉంది. పేద, మధ్య తరగతికి చిన్న రాయితీ ఇవ్వడానికి పది సార్లు ఆలోచించే మోడీ సర్కార్.. ఐడిబిఐ బ్యాంక్‌ను కొనుగోలు చేసే ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు మాత్రం పన్నులో రాయితీ ఇవ్వాలని భావిస్తోంది. ఈ సంస్థ కొనుగోలుదారులకు పలు పన్ను మినహాయింపులను ఇవ్వాలనే యోచనలో కేంద్రం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ బ్యాంక్ ప్రయివేటీకరణకు వీలుగా బిడ్ల దాఖలకు గాను గడువును జనవరి 7 వరకు దీపమ్ పొడిగించింది. ఇందులో 60.72 శాతం వాటాను విక్రయానికి పెట్టింది.

ఆసుస్ ల్యాప్‌టాప్‌లపై 38% వరకు తగ్గింపు

ముంబయి : ల్యాప్‌టాప్‌ల ఉత్పత్తిదారు అసుస్ ఇండియా కొత్తగా అసుస్ గేమింగ్ డే సేల్‌ను ప్రకటించింది. ఇందులో మొత్తం గేమింగ్ పిసి పోర్ట్‌ఫోలియోపై ఈ ఆఫర్ అసుస్ ఇ-షాప్, ఆసుస్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, ఆర్‌ఒజి స్టోర్లలో లభ్యమవుతాయని తెలిపింది. ఆర్‌ఒజి, టఫ్ ల్యాప్‌ట్యాప్‌లపై 38 శాతం వరకు తగ్గింపును అందిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఆఫర్ డిసెంబర్ 23 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపింది.

నేడు ఎల్‌బి స్టేడియంలో క్రిస్మస్ వేడుకలు

- హాజరుకానున్న సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సిఎం కెసిఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సంబంధిత ఏర్పాట్లను దళిత అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. ఈ వేడుకల్లో సుమారు 12 వేల మంది పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల సమయానికే అందరూ ఎల్‌బి స్టేడియానికి చేరుకోవాలని సూచించారు. సాయంత్రం ఆరు గంటలకు సిఎం కెసిఆర్ స్టేడియానికి చేరుకుంటారని చెప్పారు. విందుతో పాటు కొంత మందికి అవార్డులు అందజేయనున్నామని తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, స్టీఫెన్ సన్, ఎమ్మెల్సీలు రాజేశ్వరరావు, సురభివాణి, నగర మేయర్ విజయ లక్ష్మీ, ఉన్నారు.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE::GUNTUR
I.A.No.21/2021 in O.S.No.10/2021

Between:
M/s. Jaya Agencies, Rep by its partner Tavidisetty Tandava Krishna
...Petitioner/Plaintiff
AND
01.M/s. Sri Srinivasa Traders, Rep by its Prop. Perla Venkata Subramanyeswara Gupta (Died) per Lrs. (Defendant/Proposed 1st Defendant)
02.Perla Aruna
03.Perla Pavan
04.Perla Rajesh
05.Maddala @ Perla Latha
06.Perla Lakshmi Kumari
...Respondents/Respondents

పై నంబరు గల దావాలో వాది అయిన నా క్లయింటు జయా ట్రేడర్స్ పట్నంబజార్, గుంటూరు Rep by its partner తవిడిశెట్టి తాండవ కృష్ణ అను వారు ప్రతివాది అయిన M/s.శ్రీనివాసా ట్రేడర్స్, చీరాల Rep by its Prop.పేర్ల సుబ్రహ్మణేశ్వర గుప్తా మీద తన వ్యాపార ఖాతా బాకీ వసూలు నిమిత్తము పై నంబరు గల దావాను వేసి యున్నారు. సదరు కేసులో సదరు ప్రతివాది యొక్క ఆస్తిని అమ్మకుండగా **I.A.No.21/2021 in O.S.No.10/2021** నందు మధ్యంతర వుత్తర్వులు పొందియున్నారు. సదరు వ్యాజ్యము నడుచుచున్న సమయములో సదరు ప్రతివాది అయిన పేర్ల సుబ్రహ్మణ్యేశ్వర గుప్తా ది.16-07-2021 ఇంటస్టేట్ గా మరణించినందున పై తెల్పిన పేర్లు గల వారి వారసులను ప్రతివాదులు 2 నుండి 6 గా స్థానిక శ్రీ 3 వ అదనపు జిల్లా జడ్జి వారు చేర్చినందున శ్రీ కోర్టు వారి నుండి దావా సమనులు మీకు పంపినను మీరు చీరాలలోనే వుండి కూడా కావలననే తీసుకొనక హైదరాబాదులో వున్నారని చీరాలలో గల మీ యొక్క అడ్రసుకు వచ్చిన చీరాల శ్రీ కోర్టువారి సిబ్బందికి అబద్దము చెప్పించి వున్నారని తెలిసి అయినప్పటికి హైదరాబాదు లో మీరు నివశిస్తున్న చిరునామా వాదికి తెలియనందున సదరు విషయము పై శ్రీ కోర్టు వారికి విన్నవించిన దరమిలా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా ది.06-01-2023న ఉదయం గం.10-30ని॥లకు స్థానిక శ్రీ 3 వ అదనపు జిల్లా జడ్జి గుంటూరు వారి కోర్టు ఎదుట హాజరగుటకు మీకు ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తము ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క అభ్యంతరములు తెలియజేయుటకు ఆర్డరు వేసియున్నారు. కావున ప్రతివాదులైన మీరందరూ ది.06-01-2023 న ఉదయం గం.10-30 ని॥లకు స్థానిక శ్రీ 3 వ అదనపు జిల్లా జడ్జి గుంటూరు వారి సమక్షములో జరుగు వాయిదాకు మీరు ప్రత్యక్షముగా కానీ మీచే నియమించబడు వకీలుగారి ద్వారా కానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై తమరు పై కేసులో గ్రంథము నడిపించుకొనుటలో మీ యొక్క అభ్యంతరములు తెలయచేయుటకు ఆర్డరు వేసియున్నారు. అట్లు హాజరు కానీ యెడల సదరు పై తెల్పిన కేసు మీయొక్క పరోక్షములో తీర్మానము జరుగునని మీకు ఇందుములకముగా తెలియచేయడమైనది.

వాయిదా తేదీ:06-01-2023.
NOTICES IN
1)O.S.No.10/2021 on the file of III ADDL DISTRICT JUDGE:GUNTUR.
2)I.A.No.21/2021 in O.S.No.10/2021 on the file of III ADDL DISTRICT JUDGE:GUNTUR.

ఇట్లు
చుందూరు సత్యసాయిబాబు,
న్యాయవాది,
గుంటూరు, సెల్:9392356995